# కర్నూలు | నంద్యాల

# వార్త

15 డిసెంబర్ , 2024 ఆదివారం పేజీలు 4


## మద్దిలేటిస్వామికి.. భక్తజన సందోహం



**బేతంచెర్ల, డిసెంబర్14, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడం జరిగింది. స్వామివారికి వివిధ రూపాల్లో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దేవాదాయశాఖ ఉపకమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి ఎం.రామాంజనేయులు పర్యవేక్షణ చేశారు. స్వామిఅమ్మవార్లకు వివిధ సేవా టిక్కెట్లు, లడ్డూ విక్రయాలు, రూము బాడుగలు, విరాళాల ద్వారా రూ.4,44,309ల ఆదాయం చేకూరినట్లు ఆయన తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రం గద్వాల పట్టణానికి చెందిన ఎన్.నవీన్ కుమార్ ఆయన తాత కీ.శే.ఎస్.శాంతన్న, అవ్వ మల్లమ్మల జ్ఞాపకార్థం స్వామివారి ఆలయ అభివృద్ధికి రూ.1,11,111లు విరాళంగా ఇచ్చినట్లు ఈవో తెలిపారు.



## చెదురుమధురు సంఘటనలు మినహా.. సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంతం

- జిల్లా 261 సంఘాల్లో ప్రశాంతం
- సంఘాలన్నీ తెలుగుదేశం ఖాతాల్లోకి
- తలముడిపిలో స్వల్ప ఉద్రిక్తత
- ఎమ్మెల్యే ఎంపీ వర్గీయుల మధ్య చిన్నపాటి ఘర్షణ





**నంద్యాల, డిశంబరు,14 ప్రభాతవార్తప్రతినిధి :** సాగునీటి సంఘం ఎన్నికలు చెదురుమదురు సంఘటనలు మినహా అన్నిచోట్ల ప్రశాంతంగా దాదాపు ఏకగ్రీవ బాటలో సాగినట్లు సమాచారం. ఈ ఎన్నికల్లో వైసిపి పార్టీకి చెందిన ఓటర్లు ఉన్నా కూడా చాలావరకు అంటే దాదాపు 90వరకు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. సాగునీటి సంఘం ఎన్నికలు దాదాపు 20 సంవత్సరాలుగా జరగలేదని సమాచారం.. దీనికి తోడు ఇటీవల జరిగిన అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించి 164 సీట్లు సాధించడం... వైసిపి పూర్తిగా డీలా పడిపోవడంతో అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం కు మొదటి ఎన్నికలు కావడంతో కార్యకర్తలు ఉత్సాహంగా ఎన్నికల్లో పాల్గొన్నట్లు సమాచారం. దీనికి తోడు నంద్యాల జిల్లా లో ఉన్న 7 నియోజకవర్గాల్లో .. ఉన్న శాసనసభ్యులు మొత్తం తెలుగుదేశం పార్టీకి చెందినవారు కావడం కూడా ఈ ఎన్నికలు దాదాపు 90 శాతం ఏకగ్రీవాలు చోటు చేసుకున్నాయి.ప్రతి నియోజక వర్గంలో ఒక రోజు ముందే అన్ని గ్రామాల్లో అయా సంఘాలకు సంబందించి టిసి మెంబర్ల పేర్లను ఖరారు చేసుకుని సిద్ధం అయ్యాయి. దీనితో వైసిపి సానుభూతి పరులు చాలా గ్రామాల్లో ఇల్లకే పరిమితము అయ్యాకరని తెలుస్తోంది.అయితే కొన్ని చోట్ల తెలుగు దేశంలోనే రెండు వర్గాల మధ్య స్వల్ప ఉధృక్తత చోటు చేసుకోవడము జరిగింది.అలాగే యంపి యంయల్ఎ వర్గాలకు చెందిన గ్రామమైన తలముడిపిలో ఇరువర్గాల మధ్య స్వల్ప ఉద్రిక్తత చోటచేసుకుంది. అలాగే శిరువెల్ల మండలంలోని జీనేపల్లెలో ఒక వర్గానికి చెందిన వారికి నీటి పన్ను రఖీదు అక్కడున్న రెవెన్యు అదికారి ఇవ్వక ఉండా నిరాకరించినట్లు సమాచారము దీనితో బాదితులు జిల్లా జాయింట కలెకరు కు పిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీనితో జేసి స్వయంగా రంగంలోకి దిగి పోన్ చేశారని సమాచారము. అయిన కూడా రఖీదు ఇవ్వనట్లు తెలుస్తోంది.దీనితో అ అదికారిపై జేసి అగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.ఇలా చిన్న చిన్న సంఘటనలు మినహా సాగు నీటి సంఘం ఎన్నికలు జిల్లా వ్యాప్తంగా ప్రశాంతముగా జరిగాయి.

## ఏకైక నీటి యాజమాన్య సంఘం ఎన్నికల్లో.. డైరెక్టర్లు చైర్మన్ ఏకగ్రీవం

**- చైర్మన్ గిరిని దక్కించుకున్న అధికార పార్టీ**



**బేతంచెర్ల, డిసెంబర్14, ప్రభాతవార్త:** మండలంలో ఏకైక నీటి యాజమాన్య సంఘం కలిగిన గోర్లగుట్ట చెరువు నీటి యాజమాన్య సంఘంలో డైరెక్టర్ల ఎన్నిక, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక శనివారం ఏకగ్రీవంగా జరిగింది. ఆయకట్టు రైతులు 92 మంది ఓట్లు కలిగి ఉండగా ఎన్నికల్లో 86మంది రైతులు పాల్గొనాల్సి ఉంది. అయితే ఆరుగురు డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం టీడీపీకి చెందిన లింగాల పద్మనాభుడు అనే డైరెక్టర్‌ను సంఘం చైర్మన్‌గా, పెద్ది సావిత్రిని సంఘం వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి, ఎంపిడీవో ఫజల్ రహిమాన్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు పర్యవేక్షణాధికారి, ఎస్సార్బీసీ డీఈఈ మల్లికార్జునరెడ్డి, తహసీల్దార్ ప్రకాష్ బాబు అక్కడే ఉండి పర్యవేక్షించారు. అలాగే సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ రమేష్ బాబులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. డోన్ ఆర్డీవో నరసింహులు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి ఎన్నికల ప్రక్రియ నిర్వహణ తీరును అధికారులతో ఆరా తీశారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులకు ఆయన ఆదేశించడం జరిగింది. వారితోపాటు ఎన్నికల ఉపఅధికారి, ఆర్ఐ మహేశ్వరరెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ హేమంత్ కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు, పాల్గొన్నారు.

## అహోబిలంలో కొండపై నుంచి జారిపడి వ్యక్తి మృతి



**ఆళ్లగడ్డ, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ మండల పరిధిలోని ఎగువ అహోబిలంలో నల్లమల కొండ పైనుంచి జారీపడి నాగరాజు (40) అనే వ్యక్తి శనివారం మృతిచెందాడు. మృతుడు నాగరాజు కర్నూలు జిల్లా కల్లూరు మండలం దూపాడు గ్రామానికి చెందిన వ్యక్తిగా ఆళ్లగడ్డ రూరల్ పోలీసులు గుర్తించారు. మృతునికి భార్య, ముగ్గురు సంతానం ఉన్నారని ప్రతినెల అహోబిలం శ్రీలక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వెళ్తుతుంటాడని బంధువులు తెలిపారు.

## ద్విచక్రవాహనాలకు నిప్పుపెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



**బేతంచెర్ల, డిసెంబర్14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సిమెంటనగర్ గ్రామంలో శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనాలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో పూర్తిగా దగ్ధమయ్యాయని బాధితుడు దూదేకుల మస్తాన్ వలి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ రమేష్ బాబు శనివారం తెలిపారు. వివరాల మేరకు దూదేకుల మస్తాన్‌వలి తన ఇంటి ఆవరణంలో మూడు ద్విచక్ర వాహనాలు ఉండగా వాటికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. దీంతో మంటలు చెలరేగి రెండు ద్విచ క్రవాహనాలు పూర్తిగా దగ్ధమవ్వగా మూడవది పాక్షికంగా దెబ్బతినిందని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఇరుగుపొరుగు వారు మంటలను గమనించి తమను నిద్ర నుండి లేపడంతో ప్రాణాపాయం నుండి బయటపడ్డామని బాధితుడు వాపోయాడు.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను కలిసిన న్యాయవాదులు

**నంద్యాల, డిసెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కర్నూలు బార్ అసోసియేషన్ న్యాయవాదులు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను శనివారం కలిశారు. 60 సంవత్సరాలు దాటిన న్యాయవాదులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, శిథిలావస్థకు చేరుకున్న కర్నూలు బార్ రూమ్‌కు నిధులు కేటాయించాలని, హౌస్ సైట్స్‌ను, త్వరగా హైకోర్టు బెంచ్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, టిడిపి లీగల్‌సెల్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## సాగునీటి సంఘం ఎన్నికల్లో.. బైరెడ్డి మాండ్ర వర్గాల మధ్య ఘర్షణ..!

**: నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం జోక్యంతో సద్దుమణిగిన సమస్య**
**: సాదారణ ఎన్నికలను తలపించిన పగిడ్యాల సాగునీటి సంఘం ఎన్నికలు**
**: బైరెడ్డి రాజశేఖరరెడ్డి వర్గీయులదే సాగునీటి సంఘం ఎన్నికల్లో విజయం**





**పగిడ్యాల, డిశంబరు 14,ప్రభాతవార్త** నంద్యాల జిల్లా పగిడ్యాల సాగునీటి సంఘం ఎన్నికల్లో రాష్ట్ర టిడిపి మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరరెడ్డి నంద్యాల టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి వర్గాల మధ్య శనివారం ఘర్షణ నెలకొంది. దీంతో పోలింగ్ కేంద్రాలవద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది దీంతో నందికొ ట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం జోక్యం చేసుకోవ డంతో సమస్య సద్దుమణిగింది. సాగునీటి సంఘ ఎన్నికలు సాదారణ ఎన్నిలను తలపించాయి. సాగునీటి సంఘం పరిధిలో 12టిసిలు ఉన్నాయి. అయితే 10 టిసిస్థానానికి పోటి చేసుం దుకు వచ్చిన దండు వారి నవీననాయుడు నీటిపన్ను చెల్లించలేదనీ, నోడ్యూసర్టిఫికెట్ లేనందున, ప్రతిపాధించే అభ్యర్థికి ఓటరు జాబితా పేరులేదు. దీనికి తోడు ఇద్దరు సాక్షులు సకాలంలో రానం దను నామినేషన్ వేసేందుకు అర్హతకో ల్పోవడం జరిగింది. 11టిసి స్థానానికి పోటీ చేయడానికి సకాంలో రానందున అభ్యర్థి నామినేషన్ వేసేదుకు అభ్యంతరం చెప్పారు. దీంతో రెండు స్థానాలకు ఎన్నిలు నిర్వహించలేదు. 10టిసి స్థానాలకు మాత్రమే ఎన్నికలు నిర్వహించారు. బైరెడ్డి రాజశేఖరరెడ్డి వర్గీయులు 1వటిసి స్థానంలో బేస్త చిన్న బాలన్న ,2వటిసి స్థానంలో తలముడిపి చిన్న స్వామి, 3వటిసి స్థానంలో చల్లా పరమేశ్వరరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. 4వటిసి స్థానానికి జరిగిన పోటీలో శివయ్యపై బద్దుల మురళీధర్ 16ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ప్రత్యర్థి శివయ్యకు 2ఓట్లు మాత్రం వచ్చాయి. 5వ టిసిస్థానానికి పోటీచేసిన ప్యారి వరప్రసాద్ ప్రత్యర్థిపై 12ఓట్ల మెజార్టీతో గెలిచారు. 8వటిసి స్థానానికి పుల్యాల వాసురెడ్డిపై బొబ్బిటి నాగేశ్వరరెడ్డి అలియాస్ బాబురెడ్డి 6ఓట్ల మెజార్టీతో గెలిపొందారు. దీంతో బైరెడ్డి రాజశేఖరరెడ్డి వర్గీయులు 6టిసి స్థానాలలో విజయకేతనం ఎగురవేశారు. మాండ్ర వర్గీయులు 6టిసి స్థానంలో గుంపుల రామకృష్ణుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా 7వటిసి స్థానంలో అంబటి శ్రీనివాసులు, 9టిసి స్థానంలో గుజ్జుల పాండు, 12వటిసి స్థానంలో అర్జునరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 10స్థానాలలో 6స్థానాలు బైరెడ్డి వర్గీయులు కైవసం చేసుకోగా మాండ్ర వర్గీయులు 4 స్థానాలను కైవసం చేసుకున్నారు. రెండు స్థానాలకు ఎన్నికలు నిర్వహించలేదు. రెవెన్యూ అధికారి సరైన సమాచారం ఇవ్వలేదనీ, ఆయన ఆదేశాలతో అభ్యర్థులు ఓటర్లును పోలింగ్ స్టేషన్‌కు రాకుండా గేట్లు వేయించారనీ, దీంతో నామినేషన్ వేయడానికి రైతులు ఓటుహక్కును విని యోగించుకోలేక పోయారనీ బైరెడ్డి వర్గీయులు, ఇటు మాండ్ర వర్గీయులు అస హనం చేశారు. పక్షపాతంగా వ్యవహరిస్తు న్నారనీ బైరెడ్డి వర్గీయుడు సిపిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ మహేష్‌నాయుడు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారికి ఫోనులో ఫిర్యాదు చేశారు. దీంతో హుటాహుటీన పోలింగ్ కేంద్రానికి ఆత్మకూరు ఆర్‌డిఓ నాగజ్యోతి చేరుకుని సమస్యను అధికారులను అడిగి తెలుసు కున్నారు.. 6స్థానాలలో తమ అభ్యర్థులు విజయం సాధించామనీ చైర్మెన్, వైస్‌చైర్మెన్ పదవులు తమవారికి ఇవ్వాలనీ, వారిచేత ప్రమాణ స్వీకారం చెయ్యాలనీ పట్టు పట్టారు.1వ టిసి స్థానం నుండి 6స్థానాల్లో గెలిచిన అభ్యర్థులు చైర్మెన్ పదవి, 7నుండి కింద 10 స్థానంల్లో గెలిచిన అభ్యర్థులకు వైస్ చైర్మెన్ పదవి ఇవ్వవలసి వుంటుందనీ అధికారులు చెప్పడంతో మహేష్ నాయుడు జిల్లా కలెక్టర్ రాజకుమారి ఫోన్‌లో అధికారులపై ఫిర్యాదు చేయడంతో మెజార్టీ ఎవ్వరికి ఉంటే వారిని టిసిస్థానాలల నుండి గెలుపొందిని అభ్యర్థుల మద్దుతు మేరకు చైర్మెన్, వైస్‌చైర్మెన్‌లను ఎంపిక చేసి నియామపత్రాలను అందజేయాలనీ ఆర్‌డిఓకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేయ డంతో నాలుగు స్థానాల్లో గెలుపొందిన అభ్యర్థులు వారి నాయకుల ఆదేశాలమేరకు బయటికి వెళ్లిపోయారు.

• వివరాలు 2లో

## హోరాహోరీగా సాగునీటి సంఘాల ఎన్నికలు



**ఆదోని, డిసెంబరు 14,ప్రభాతవార్త** ఆదోని నియోజకవర్గంలో సాగునీటి సంఘాల ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. 2ఎల్ఎల్‌సి మరియు 4మైనర్ ఇరిగేషన్ నీటి సంఘాలకు ఎన్నికలు జరుగగా రెండు ఎల్ఎల్‌సి ఎన్నికలకు డబ్ల్యుయుఏ-6 పెద్దహరివాణం చైర్మన్‌గా గురులింగప్ప మరియు డబ్ల్యుయుఏ-7 సంతెకూడ్లూరు ఎల్ఎల్‌సి నీటి సంఘాల చైర్మన్‌గా బసాపురం రామస్వామి మరియు డబ్ల్యుయుఏ-6 వైస్ చైర్మన్‌గా టిడిపి సభ్యులు వీరనాగప్ప,డబ్ల్యుయుఏ-7 వైస్ చైర్మన్‌గా బిజెపి నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 4మైనర్ ఇరిగేషన్ పెద్దహరివాణం నీటి సంఘానికి బి ఉసేని చైర్మన్‌గా,వైస్ చైర్మన్‌గా కె రంగస్వామిలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇస్వి గ్రామ నీటి సంఘాలలో టిడిపి పార్టీకి చెందిన విరుపాక్షి రెడ్డి చైర్మన్‌గా,దాదావలి వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నగరూరు,ధణాపురం మైనర్ ఇరిగేషన్‌కు జనసేనకు చెందిన శివరాజ్‌కుమార్ చైర్మన్‌గా,టిడిపికి చెందిన వీరభద్రగౌడ్ వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాగనాథనహళ్లి గ్రామ మైనర్ ఇరిగేషన్ సంఘానికి టిడిపికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదోని నియోజకవర్గంలో సాగునీటి సంఘాల ఎన్నికలు పోలీసుల బందోబస్తు మధ్య ప్రశాంతంగా జరిగాయి. సాగునీటి సంఘాల ఎన్నికల్లో టిడిపి,బిజెపి,జనసేన అభ్యర్థుల గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు,రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్పలు గ్రామాల్లో పర్యటించి ఎన్నికలు ఏకగ్రీవం చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు. కొత్తగా ఎన్నికైన అన్ని నీటిసంఘాల అధ్యక్షులు,మెంబర్లకు,వైస్ చైర్మన్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు ఎన్నికైన అభ్యర్థులకు డిక్లరేషన్ ఫారాలు అందచేశారు.

## అంగరంగ వైభవంగా ఆంజనేయస్వామి జాతర మహోత్సవం

**ఆదోని, డిసెంబరు 14,ప్రభాతవార్త** మండల పరిధిలోని పాండవగల్లు గ్రామంలో పాతూరు ఆంజనేయస్వామి జాతర మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవంలో స్వామి వారి దర్శనార్థం గ్రామస్తులు,ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఆలయ ధర్మకర్త ప్రతాపం వెంకటేశ్వర్లు శెట్టి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు స్వామి వారికి వేదమంత్రాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు తలనీలాలు సమర్పించి,గండా దీపాలతో నైవేద్యాలను సమర్పించారు. విచ్చేసిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదాన వసతి కల్పించారు. జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి శ్రీ ఆంజనేయం నామస్మరణలతో మారుమోగిపోయింది. ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తెదేపా జెండాను ఎగురవేస్తాం..!

**- ఆలూరు నియోజకవర్గంలోని సాగునీటి సంఘం ఎన్నికల్లో తెలుగుతమ్ముళ్ల హవా : ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్**



**ఆలూరు, డిసెంబరు 14,ప్రభాతవార్త** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గంలోని అన్నిస్థానాల్లో తెదేపా జెండాను ఎగురవేయడం తథ్యమని ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని తెదేపా పార్టీ కార్యాలయం లో చిప్పగిరి, హొళగుంద, హాలహర్వి,ఆలూరు మండలాలకు చెందిన తెదేపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మండల కన్వినర్లు, ఎంపిటిసిలు,సర్పంచ్‌లు అందరి సమిష్టి సహకారంతో సాగునీటి సంఘం ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తెదేపా నాయకులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన అన్ని మండలాలకు చెందిన ఘనంగా సన్మానించారు. అలాగే ఇంచార్జ్ వీరభద్రగౌడ్ కూడా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులు,తెదేపా నాయకులు,కార్యకర్తలకు ఘనంగా సన్మానించారు. ఇంచార్జ్ వీరభద్రగౌడ్ మాట్లాడుతూ సాగునీటి సంఘం అధ్యక్ష,ఉపాధ్యక్షులు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ ఆలూరు నియోజకవర్గం లోని సాగునీటి సంఘం ఎన్నికల్లో తెలుగు తమ్ముళ్ల తమసత్తాచాటి హవా కొనసాగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతుల పక్షపాతి అన్నారు. తెదేపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతుల కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. ఆలూరు నియోజకవర్గంలో వేదావతి,నగరడోన రిజర్వాయర్లు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని,వేదావతి,నగరడోన రిజర్వాయర్లు పూర్తయితే ఆలూరు నియోజకవర్గం సస్య శ్యామలం అవుతుందన్నారు. ఆలూరు నియోజక వర్గంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో ఉంటే నియోజకవర్గం అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. నియోజకవర్గంలో తెదేపా కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటాన న్నారు.తెదేపా యువ నాయ కుడు గిరిమల్లేష్ గౌడ్, హొళగుంద మండల కన్వినర్ డాక్టర్ తిప్పయ్య,ఆలూరు మండల కన్వినర్ అశోక్ యాదవ్,హాలహర్వి మండల కన్వినర్ సుధాకర్, హొళగుంద తెదేపా సీనియర్ నాయకులు రాజా పంపన్నగౌడ్,తెదేపా యువ నాయకులు మిక్కిలి శివప్రసాద్, హువ్వలూరు కాడప్ప,రైస్‌మిల్ మురళీ,సాలీభాషా, సుభాన్, మోయిన్, ఆదాం, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చోరీ చేసిన ముద్దాయి అరెస్టు

**: రూ.1,45,000లు, బంగారు, వెండి రికవరీ**

**ఆత్మకూరు,డిసెంబర్14,ప్రభాతవార్త:** పట్టణంలోని స్వరాజ్‌నగర్‌లో చోరీ చేసిన ముద్దాయిని అరెస్టు చేసిన్నట్లు అర్బన్ సిఐ రాము, ఎస్ఐలు హుసేన్‌బాష, వెంకట నారాయణరెడ్డిలు తెలిపారు. శనివారం పట్టణంలోని పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వరాజ్‌నగర్‌లో బాడుగ ఇంట్లో నివాసం ఉంటున్న ఆదిలక్ష్మి ఈనెల 9వతేదిన తన ఇంట్లో దొంగతనం జరిగిందని ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని విచారణ ప్రారంభించడం జరిగిందన్నారు. సీసీ కెమెరాల ఆధారంగా 14.12.2024వతేదిన మధ్యాహ్నం షేక్.ఖాదర్‌బాష వయస్సు 32 సంవత్సరాలు పట్టణంలోని గరీబ్‌నగర్‌కు చెందిన అతని అరెస్టు చేసి అతని వద్ద నుండి 4 బంగారు ఉంగరాలు, 1.75గ్రాముల రెండు జతల బంగారు కమ్మలు, 10 గ్రాముల ఒక బంగారు చైను, ఒక జత వెండి పట్టీలు 10 తులాలు, స్కూటి, స్వాదీన పరుచుకోవడం జరిగిందన్నారు. ముద్దాయిని రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. కేసు దర్యాప్తులో ప్రతిభ కనపరిచిన సిఐ రాము, ఎస్ఐలు హుసేన్‌బాషా, వెంకటనారాయణరెడ్డి, ఏఎస్ఐ సంజీవుడు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుల్ బాలకృష్ణ, మౌలాలి, లక్ష్మణ్, మదార్ సాహెబ్, శివరాముడు, రవికుమార్‌లను డిఎస్పీ రామాంజి నాయక్ ప్రశంసించారు.



## సాగునీటి సంఘం ఎన్నికల్లో.. బైరెడ్డి మాండ్ర వర్గాల మధ్య ఘర్షణ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** దీంతో 6స్థానాలలో గెలుపొందిన అభ్యర్థుల ఆమోదంతో చైర్మెన్‌గా తలముడిపి చిన్నస్వామి, వైస్‌చైర్మెన్‌గా బొబ్బిటి నాగేశ్వరరెడ్డి అలియాస్ బాబురెడ్డిలను ఎన్నుకోవడంతో చైర్మెన్‌గా తలముడిపి చిన్నస్వామి, వైస్‌చైర్మెన్‌గా బొబ్బిటి నాగేశ్వరరెడ్డి, అలియాస్ బాబురెడ్డిలకు నోడల్ అధికారి విజయకుమార్, ఎన్నికల అధికారి బిఎల్, నాగేంద్రయ్య నియామక పత్రాలను అందజేశారు. దీంతో ఉత్కంఠభరితంగా జరిగిన పగిద్యాల సాగునీటి సంఘం ఎన్నికలకు తెరపడింది. తహశీల్దార్ శివరాముడు, డిప్యూటీ శీల్దార్లు మురళీ, మధు, ఆర్ఐ రంగారెడ్డి, విఆర్ఓలు, విఆర్ఏలు, పిఓలు ఎన్నిలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో బైరెడ్డి వర్గీయులు సివిల్‌సప్లై రాష్ట్రడైరెక్టర్ తలముడిపి మహేష్‌నాయుడు ,భూషిరెడ్డి, పల్లె సత్యనారాయణరెడ్డి, మా oద్ర వర్గీయులు పుల్యాల రాజశఖరెడ్డి, ఒగిలి శ్రీనివాసులు, పుల్యాల వాసురెడ్డి, మహేశ్వరరెడ్డి, మద్దిలేటి, కుమ్మరి మాజీ సర్పంచ్ గోవిందు, సిఎం షమీర్, బొగ్గుల దామోదరెడ్డి పాల్గొన్నారు.

**పగిద్యాల సాగునీటి సంఘం ఎన్నికలకు భారీగా పోలీస్ బందోబస్తు :**

నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం, ఫ్యాక్షన్‌జోన్ సిఐ పార్థసారథి, బ్రహ్మణకొట్కూరు ఎస్ఐ తిరుపాలు, ఎఎస్ఐలు కృష్ణుడు, సుబ్బారావు, పోలీస్ సిబ్బంది ఏలాంటి సంఘటనలు జరగకుండా భారీగా పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశారు.

## వెల్దుర్తిలో ఏకగ్రీవమైన సాగునీటి వినియోగదారుల ప్రాదేశిక ఎన్నికలు

– 5 గ్రామాల 6 చెరువులకు అధ్యక్ష,ఉపాధ్యక్ష పదవులు తెదేపా కైవసం..



**వెల్దుర్తి,డిసెంబర్14,ప్రభాతవార్త**

మండలంలోని 5 గ్రామాలకు సంబంధించి సాగునీటి వినియోగదారుల ప్రాదేశిక ఎన్నికలు శనివారం ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో నిర్వహించారు.మండలంలోని యల్.నగరంలోని పెద్దచెరువు, వెల్దుర్తిలో వీరన్నగట్టు చెరువు,కాంథాన్ చెరువు,సూదేపల్లి,గోవర్దనగిరి,నర్సా పురం గ్రామాల్లోని చెరువులకు సంబంధించి ఎన్నికలు జరిగాయి.ఆయా గ్రామాల్లోని నాయకులు తమ అనుచర వర్గాలకు పదవులు దక్కించుకున్నారు.మండలంలోని యల్.నగరం పెద్దచెరువుకు మండల తహశీల్దార్ చంద్రశేఖరవర్మ,వెల్దుర్తి వీరన్నగట్టు చెరువుకు ఎంపిడిఓ సుహాసినమ్మ,కాంథాన్‌చెరువుకు మండల వ్యవసాయాధికారి (ఏఓ) అక్బర్‌బాష,సూదేపల్లి చెరువుకు ఆర్‌డబ్ల్యూయస్ ఏఇ మునెయ్య,గోవర్దనగిరి చెరువుకు ఇరిగేషన్ ఏఇ ప్రవీణ్‌సాగర్,నర్సా పురం చెరువుకు ఇరిగేషన్ ఏఇ చంద్రశేఖర్‌లు ఎన్నికల అధికారులుగా ఉన్నారు.నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగింది.వెల్దుర్తి వీరన్నగట్టు చెరువుకు అధ్యక్షులుగా చిన్నగోపాల్‌గౌడ్ ,కాంథాన్‌చెరువుకు అధ్యక్షులుగా ఏసిఎం కిట్టు,నరసాపురం చెరువు అధ్యక్షులుగా వెంకటేశ్వర్లుగౌడ్,లక్ష్మీనగరం చెరువుకు మురళీధర్‌రెడ్డి,సూదేపల్లి చెరువుకు వడ్డెమద్దయ్య, గోవర్దనగిరి చెరువుకు రామక్రిష్ణారెడ్డి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులు,కమిటీ సభ్యులను సైతం ఎన్నుకున్నారు.వైకాపా రాష్ట్ర కమిటీ ఎన్నికలను బహిష్కరించడంతో తెదేపాకు మార్గం సుగమమైంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెల్దుర్తి సర్కిల్ సిఐ మధుసూధన్ పర్యవేక్షణలో ఎస్సై అశోక్,పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్,సూదేపల్లి జయరాముడు,గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు, సుధాకర్‌గౌడ్,మల్లికార్జున,ఐజయ్య,బజారు తెదేపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

– ఏకగ్రీవంగా నీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక



**గడివేముల, డిశంబర్14, ప్రభాతవార్త;** మండలంలో శనివారంనాడు జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో అధ్యక్షులు, ఉపాధ్యక్షులను అన్నిచోట్ల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిలో డబ్ల్యూయూఏ-10 కొర్రపోలూరు నీటి సంఘం అధ్యక్షుడిగా శకునాల శివశంకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా వేణుమాధవ, డబ్ల్యూయూఏ-13 చిందుకూరు అధ్యక్షులు పంట రామచంద్రరెడ్డి, ఉపాధ్యక్షులు రాచమల్ల శివశంకర్, డబ్ల్యూయూఏ-14 కొరటమద్ది అధ్యక్షుడిగా బొమ్మన యుగంధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా దొంతర బోయిన పెద్ద అంకన్న, డబ్ల్యూయూఏ-15 కరిమద్దెల అధ్యక్షుడిగా పసుల ఈశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా అంబటి వెంకటరెడ్డి, ఎం1 కుందూ ఆయకట్టు అధ్యక్షుడిగా అంగజాల శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా మచ్చా వెంకటేశ్వర్లు ఏకగ్రీవమయ్యారు. ఎన్నికైన వారిని టీసీలు, స్థానిక టీడీపీ నాయకులు, అభిమానులు పూలమాలలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ నరేంద్రరెడ్డి, మంచాలకట్ట శ్రీనివాసరెడ్డి, ఎస్ఏ రఫీక్, పంట దిలీప్‌కుమార్, పంట మద్దిలేటిరెడ్డి, కొత్త బోయిన మల్లికార్జున, జంగిటి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి గట్టి బందోబస్తు నిర్వహించారు.

## జాబ్‌మేళను సద్వినియోగం చేసుకోండి

**ఆత్మకూరు,డిసెంబర్14,ప్రభాతవార్త:**



శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్‌మేళను సద్వినియోగం చేసుకోవాలని స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి వి.శ్రీకాంత్‌రెడ్డిలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిసెంబర్ 17వ తేదిన ప్రభుత్వ హైస్కూలు గ్రౌండ్ కేవికే స్టేడియం కార్యాలయ ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో చదువుకొని ఖాళీగా ఉన్న యువత కోసం శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాబ్ మేళకు 5 ప్రవేట్ కంపెనీలు వస్తున్నాయన్నారు. పదవతరగతి, ఐటిఐ, డిప్లోమ, ఇంటర్, డిగ్రీ, పిజీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. 6303244165, 7673902328 నెంబరులను సంప్రదించాలన్నారు.

## కూటమి నాయకుల అరాచకాల వల్లే సాగునీటి సంఘాల ఎన్నికలను బహిష్కరించాం..!

**పెద్దకడుబూరు,డిసెంబరు 14,ప్రభాతవార్త**



పెద్దకడుబూరు మండలంలో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలను కూటమి నాయకుల అరాచకాల వల్లే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బహిష్కరించిందని వైసిపి జిల్లా కార్యదర్శి పురుషోత్తంరెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సాగునీటి సంఘం ఎన్నికలు ప్రజాస్వామ్య బద్దంగా జరగలేదని ఏకపక్షంగా ఎన్నికలు నిర్వహించుకునేందుకు కూటమి నాయకులు కుట్ర చేస్తూ అరాచకాలకు పాల్పడడం వల్లే వైసిపి పార్టీ ఎన్నికలకు దూరంగా ఉండాల్సి వచ్చిందన్నారు. ఎన్నికలకు సంబంధించిన అంశాలను వైసిపి నేతలకు తెలుపకుండ అధికారులు కూటమి నాయకులకు కొమ్ము కాశారన్నారు. ఇలాంటి ఎన్నికల్లో వైసిపి పార్టీ పోటీ చేయదలచుకోలేదన్నారు. భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లోనైనా కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్దంగా జరపాలని ఆయన కోరారు.

## సాగునీటి సంఘాలు టిడిపి కైవసం



**చాగలమర్రి, డిసెంబర్ 14, ప్రభాతవార్తః**

చాగలమ ర్రి మండలంలో శనివారం జరిగిన 11 సాగునీటి సంఘాల ఎన్నికలు తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. వీటి పరిధిలో 108 మంది సభ్యులు కూడ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో డి వనిపెంట చెరువుకు గోపాల్, ముత్యాలపాడు చెరువుకు గోపాల్‌రెడ్డి, చింతలచెరువుకు వెంకటరామిరెడ్డి, కెసి కెనాల్ సాగునీటి సంఘాల పరిధిలో మల్లెవేముల అన్నపురెడ్డి జమాల్‌రెడ్డి, పెద్దబోధనం సుద్దపల్లె భైపురెడ్డి, టిజిపి పరిధిలోని సాగునీటి సంఘాలకు చింతలచెరువుకు వెంకటసుబ్బమ్మ, పెద్దబోధనం షజ్జారెడ్డి, శెట్టివీడుకు శ్రీరామిరెడ్డి, ముత్యాలపాడు 43 బ్లాక్‌కు సరస్వతమ్మ, 44వ బ్లాక్‌కు వెంకటేశ్వర్లు, పెద్దవంగలి సాగునీటి సంఘానికి సంజీవరెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తహశీల్దార్ రవికుమార్ తెలిపారు. ఈఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐ రమేష్‌రెడ్డి గట్టి పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నాగిరెడ్డిని అభినందించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

– సాగునీటి సంఘం అధ్యక్షులుగా నాగిరెడ్డి ఉపాధ్యక్షులుగా రామకృష్ణ ఎన్నిక

**బనగానపల్లెరూరల్, డిసెంబర్14, ప్రభాతవార్త:**



మండలంలోని తమ్మడపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కొమ్మిరెడ్డి నాగిరెడ్డిని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ఆయన కార్యాలయంలో అభినందించారు. ఈ మేరకు శనివారం నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో భాగంగా తమ్మడపల్లె గ్రామానికి చెందిన కొమ్మిరెడ్డి నాగిరెడ్డి సాగునీటి సంఘం అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా రామకృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన నాగిరెడ్డి, రామకృష్ణలు మర్యాదపూర్వకంగా బీసీ రాజారెడ్డిని కలిశారు. బీసీ రాజారెడ్డి వారిని ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ఎస్సార్బీసీ పంట కాలువలు అభివృద్ధి చేయడంతోపాటు రైతులకు అవసరమయ్యే సేవలు అందించాలని సాగునీటి సంఘం సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏకగ్రీంగా ఎన్నికైన సాగునీటి యాజమాన్య సంఘం చైర్మన్లు



**సిబెళగల్, డిసెంబర్14, ప్రభాతవార్త:** సిబెళగల్ మండలంలోని నాలుగు సాగునీటి యాజమాన్య సంఘాలకు చైర్మన్లు శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇందులో మండలంలోని సిబెళగల్ గ్రామంలోని 42వ టీసీ సాగునీటి యాజమాన్య సంఘం చైర్మన్‌గా ప్రతాప్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా బోయ రంగన్న, 47వ టీసీ బ్రాహ్మణదొడ్డి సాగునీటి యాజమాన్య సంఘం చైర్మన్‌గా వి.లక్ష్మన్నగా, వైస్ చైర్మన్‌గా నాగరాజు, 48వ టీసీ పోలకల్ చైర్మన్‌గా చిన్న రంగన్న, వైస్ చైర్మన్ గుండ్లకొండ గోవిందు, 49వ టీసీ కొండాపురం గ్రామం సాగునీటి యాజమాన్య సంఘం చైర్మన్‌గా చిన్న తిమ్మప్ప, వైస్ చైర్మన్‌గా శంకర్ మాణిక్యరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన సాగునీటి యాజమాన్య సంఘ చైర్మన్లు మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన కోడుమూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిలకు, అలాగే సాగునీటి సంఘం ఓటర్లకు, ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య..

**కోసిగి, డిసెంబరు 14, ప్రభాతవార్త**



నిత్యం మద్యం సేవించి ఇంట్లో భార్యతో గొడవపడే చిన్న రంగప్ప(48) అనే వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు.. శనివారం ఉదయం ఇంట్లో ఉన్న పురుగుల మందు డబ్బాలో నీరు పోసుకుని తాగినట్లు బంధువులు తెలిపారు.. కోసిగి మండలంలోనిడి.బెళగల్ గ్రామానికి చెందిన చాకలి చిన్న రంగప్ప, పద్మమ్మ దంపతులు కూలీ పనులు చేసుకుంటూనే రెండెకరాలు పొలంను కౌలుకుతీసుకుని జీవనం సాగించేవారు..కాగా చిన్నరంగన్న మాత్రం రోజూ మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్యతో గొడపపడేవాడు..ఇద్దరుకూతుర్లు, ఒక కుమారుడు చెంతనే ఉన్నప్పటికీ భార్యతో గొడవ పడుతు ఉండేవాడు..అయితే ఏమి జరిగిందో తెలియని విషయంగా పురుగుల మందు డబ్బలోని మందును సేవించి అపస్మారక స్థితిలోకి చేరుకోవడంతో గమనించిన బంధువులు వెంటనే కోసిగి పిహెచ్‌సికితరలించారు..అప్పటికే కొన ఊపరితో ఉన్న చిన్నరంగన్నను వైద్యులు వైద్యం అందించేలాపే మృతి చెందినట్లు కుటుంబసభ్యులుతెలిపారు..కాగా మృతి చెందిన చాకలి చిన్నరంగన్న కౌలుకు భూమిని తీసుకుని సాగు చేస్తున్నాడని, ప్రభుత్వం ఈ విషయంను గుర్తించిమృతి చెందిన రైతుకు ఆర్థిక సహాయం అందించాలని కమ్యూనిష్టు నాయకులు డిమాండ్ చేసారు..

## సాగునీటి ఎన్నికలు ప్రశాంతం

**గోనెగండ్ల డిసెంబరు 14 ప్రభాతవార్త**



గోనెగండ్ల మండలంలోని సాగునీటి ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి.మండలంలోని ఎనిమిది డబ్ల్యుఏ ప్రెసిడెంట్లకు జరిగిన ఎన్నికలలో 1.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోనెగండ్ల,2.ఎపీపీ స్కూల్ అలువాల,3.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దనేలటూరు, గాజుల దిన్నె ప్రాజెక్టు సాగునీటి సంఘాలకు ఐదు కేంద్రాలు 4 జిల్లా పరిషత్ హైస్కూల్,హెచ్ కైరవాడి,5.గ్రామ సచివాలయం తిప్పనూరు,6 ఏపీ మోడల్ స్కూల్ గాజులదిన్నె,7.గవర్నమెంట్ జూనియర్ కళాశాల గాజులదిన్నె ప్రాజెక్టు,8.జీపీడీ ఏఈ పాత ఆఫీసు గాజులదిన్నె ప్రాజెక్టు దగ్గర పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఆయా కేంద్రాల దగ్గర ఆయా గ్రామాల సభ్యులు హజరై ఎన్నిక నిర్వహించారు.టీసీ సభ్యులు ఎన్నిక ఉదయం 8.30నుంచి మధ్యహ్నం 1.30 వరకు అనంతరం భోజన విరామం తరువాత సాయంత్రం డబ్ల్యుఏ ప్రెసిడెంట్ ఎన్నిక నిర్వహించారు.సీఐ గంగాధర్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.ఎల్లెల్సీ,జీడీపీ కాలువకు డబ్ల్యుఏ ప్రెసిడెంట్‌లుగా టీడీపీ సానుభూతి పరులే ఎన్నికయ్యారు.గోనెగండ్ల సెక్షన్ ఎల్లెల్సీ కింద పీడీ కాలువకు ప్రెసిడెంట్‌గా కల్లపారి రంగముని,వైస్ ప్రెసిడెంట్ గా కులుమాల రంగస్వామి,డీపీ 86 కాలువ కు బాయిగడ్డ ఉసేన్ ప్రెసిడెంట్‌గా,వైస్ ప్రెసిడెంట్‌గా రాళ్లదొడ్డి గొల్ల మల్లేష్,ఎంఎల్ఎస్‌పీ కాలువకు ప్రెసిడెంట్ కే.శ్రీనివాసులు,వైస్ ప్రెసిడెంట్‌గా కురువ కృష్ణ ఎన్నికయ్యారు.అలాగే గాజులదిన్నె ప్రాజెక్టు కింద ఉన్న కాలువలకు హెచ్ కైరవాడి కాలువకు ప్రెసిడెంట్‌గా రామనరసప్ప,వైస్ ప్రెసిడెంట్‌గా ప్రెమరి ఏసన్న, ఒంటెదుదిన్నె కాలువకు ప్రెసిడెంట్‌గా పుట్టపాశం బీటీ బడేసా,వైస్ ప్రెసిడెంట్‌గా చాకలి నాగన్న,తిప్పనూరు కాలువకు ప్రెసిడెంట్‌గా బోయ కౌలుట్లయ్య,వైస్ ప్రెసిడెంట్‌గా చిన్న రాముడు,కున్నూరు కాలువకు ప్రెసిడెంట్‌గా బోయ కృష్ణయ్య,వైస్ ప్రెసిడెంట్‌గా లక్ష్మిదేవమ్మ,లింగందిన్నె కాలువకు ప్రెసిడెంట్‌గా కురువ రంగన్న,వైస్ ప్రెసిడెంట్‌గా ఉప్పరి రాముడు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు.వీరు ఆయా కేంద్రాలలో ఉన్న ఎన్నికల ఆధికారులు ఎన్నిక ధృవీకరణ పత్రాలను అందజేశారు.

## కాశిరెడ్డినాయన 29వ ఆరాధన కార్యక్రమం



**కొలిమిగుండ్ల, డిసెంబర్14, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని నాయునిపల్లె రోడ్డులో వెలసిన కాశిరెడ్డినాయన దేవాలయంలో శనివారం స్వామివారి 29వ ఆరాధాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించి రా త్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి పేరం బయ్యపురెడ్డి ప్రతి సంవత్సరం సొంత నిధులు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రామ్‌కో ప్రతినిధులు జనరల్ మేనేజర్ రవికుమార్, శోభన్‌బాబు, రామేశ్వరరెడ్డి, పేరం బయ్యపురెడ్డి, పేరం సూర్యనారాయణరెడ్డి, పేరం కిషోర్‌రెడ్డి, పిట్టం రామకృష్ణారెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, అన్నయ్య, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీ ఉన్నవారిని ఆదరిద్దాం



**బేతంచెర్ల, డిసెంబర్14, ప్రభాతవార్త:** హెచ్ఐవీ, ఎయిడ్స్ అనేది అవగాహన రాహిత్యంతోనే వస్తుందని వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని బారినపడిన వారిని దూరంగా ఉంచకుండా వారిని ఆదరించాలని హ్యాండ్స్ సేవా సంస్థ ప్రాజెక్టు మేనేజర్ మధుకుమార్ శనివారం పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్ ్స నియంత్రణ సంస్థ, లెప్రసీ వారి సహకారంతో ఇన్‌ఫార్మేషన్ స్టాల్ ద్వారా ప్రజలకు హెచ్ఐవీ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. హెచ్ఐవీ కేవలం నాలుగు పద్దతుల ద్వారా మాత్రమే వస్తుందన్నారు. అసురక్షిత శృంగారం, పరిక్షించని రక్తం ఎక్కించడం ద్వారా, కలుషితమైన సూదుల, సిరంజిల ద్వారా, హెచ్ఐవీ ఉన్న తల్లి నుండి బిడ్డకు మాత్రమే సంక్రమిస్తుందని ఇతర ఏ కారణాల వల్ల వ్యాపింజే ప్రసక్తేలేదన్నారు. అలాంటప్పుడు వ్యాధి బారినపడిన వారిని చులకనగా చూడడం, దూరంగా పెట్టడం వంటిది సరైందికాదని వారి వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవన్న విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తించాలని ఆయన కోరారు. హెచ్ఐవీ పరీక్షలు ప్రభుత్వ వైద్యశాలలోని ఐసీటీసీ నందు ఉచితంగా చేస్తారని అక్కడ వారు విషయాలను గోప్యంగా ఉంచుతారని తెలియజేశారు. హెచ్ఐవీ నిర్ధారణ అయినట్లయితే ఏఆర్‌టీ మందులు వాడాలని కర్నూలు, నంద్యాల ప్రభుత్వాసుపత్రులను ఈ మందులను ఉచితంగా ఇస్తారని ఆయన తెలియజేశారు. ఆయనతోపాటు హ్యాండ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దత్త జయంతి



**వెలుగోడు, డిసెంబర్ 14, ప్రభాతవార్తః** వెలుగోడు పట్టణం సాయిబాబా ఆలయంలో శనివారం భక్తుల నడుమ దత్త జయంతి వేడుకలను ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో కాకడ హారతి, భజన, సేవా పల్లకీ, శేజ్‌హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు.

## సాగునీటి ఎన్నికల్లో టి.డి.పి పార్టి విజయదుందుబి

: మండలంలో అన్ని స్థానాలు ఏకగ్రీవం



**క్రిష్ణగిరి,డిసెంబర్14,ప్రభాతవార్త :** సాగునీటి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టి బలపరిచిన అభ్యర్థులు విజయదుందుబి మోగించారు.ప్రత్యర్థి పార్టిల అభ్యర్థులు ఎవరు పోటీకి అభ్యర్థులు లేకపోవడంతో అన్ని స్థానాలు ఏకగ్రీవం అయినాయి.కంభాలపాడు చెరువునుంచి ఛైర్మన్‌గా కె.యి రమాదేవి,పెనుమాడ చెరువు ఛైర్మన్‌గా పెనుమాడ క్రిష్ణమూర్తి,కూర్మగిరి చెరువు ఛైర్మన్‌గా ఆలంకొండ బిళ్ల వెంకటేశ్వర్లు,బోనాల చెరువు ఛైర్మన్‌గా గండ్ల లక్ష్మన్న,హంద్రినీవా కాలువ చుంచు ఎర్రగుడి నుంచి గొంగళ్ల నడిపి మద్దయ్య,హంద్రినీవా కాలువ లక్కసాగరం నుంచి వడ్డెసుధాకర్,వై.యస్ చైర్మన్‌గా దా మెదర్ రెడ్డి,పోతుగల్లు జి.డి.పి కాలువ నుంచి సోమలింగడు,జి.డి.పి కాలువ మెన్నెకుంట నుంచి చిన్నమద్దయ్య,జి.డి.పి కాలువ స్తోత్రం ఎర్రగుడి నుంచి మౌళాలి,జి.డి.పి కాలువ తొగర్చెడు నుంచి నడిపి బాస్కర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.వీరందరికి ఎన్నికల అధికారులు వారు విజయం సాదించిన డిక్లరేషన్ ఫారములు అందజేశారు.ఈ ఎన్నికల ను మండల యం.పి.డి.ఓ విజయమోహన్ పర్యవేక్షించారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా యస్.ఐ మల్లికార్జున గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులకు మండల టి.డి.పి నాయకులు ఆల oకొండ నబిసాహెబ్,మండల టి.డి.పి అధ్యక్షుడు కటారుకొండ మ(ద్రి)శ్రీరాములు,తెలుగు యువత మండల అధ్యక్షులు బొంతిరాళ్ల రఫీ సాహెబ్ అభినందనలు తెలిపారు.సాగునీటి పారుదలలో రైతుల కోసం పనిచేయాలని సూచించారు.

## రాజీ మార్గమే రాజ మార్గం....

– కేసుల సత్వర పరిష్కారానికి ఏకైక మార్గం లోక్ అదాలత్

– రెండో అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ

**ఆదోనిలీగల్, డిశంబర్14, ప్రభాతవార్త;** రాజీ మార్గమే రాజమార్గమని, కేసుల సత్వర పరిష్కారానికి ఏకైక మార్గం జాతీయ లోక్ అదాలత్ అని సెకండ్ అడిషనల్ జిల్లా జడ్జి పి.జె.సుధ, సీనియర్ సివిల్ జడ్జి జి.యజ్ఞ నారాయణలు అన్నారు. ఈ మేరకు శనివారం ఆదోని జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన లోక్ అదాలత్‌లో వివిధ రకాల కేసులను జిల్లా రెండో అదనపు జడ్జి పి.జె.సుధ పరిష్కరించారు. వాహనాల యాక్సిడెంట్ కేసులో భాగంగా 2019 జూన్ 9వ తేదీన 6 గంటల సమయంలో నందవరం మండలం హాలహర్వి గ్రామం వద్ద జరిగిన లారీ, ఎద్దులబండి ఢీకొన్న సంఘటనలో చాకలి చిన్నబడేసాబ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మంగళి సరడప్పకు స్వల్ప గాయాలు కాగా, కేసు పరిష్కారంలో భాగంగా జడ్జి సమక్షంలో మృతుడికి రూ.4.50 లక్షలు అందజేశరు. అలాగే గాయాలు పాలైన శరణప్పకు కూడా రూ.50 వేలు నగదును అందజేశారు. యాక్సిడెంట్ జరిగిన లారీకి ఇన్సూరెన్స్ లేకున్నందున ఆ లారీ ఓనర్, డ్రైవర్ కలిసి రాజీ నిమిత్తమై నగదు చెల్లించినట్లు జడ్జి వెల్లడించారు. ఈ కేసు తరపున ఎమ్మిగనూరుకు చెందిన న్యాయవాది వి.లక్ష్మయ్య, ఆదోనికి చెందిన టి.రాజేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు. అలాగే అన్ని కోర్టులకు సంబంధించి దాదాపు 309 కేసులు పరిష్కారమైనట్లు చెప్పారు. సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుకు సంబందించి 997 కేసులు పరిష్కారమయ్యాయన్నారు. ఏదేమైనా సమయం వృథా గాకుండా జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గంలో కేసులు సత్వర పరిష్కారమవుతున్నాయని, ఈంతో బాధితులు ఊరట చెందుతున్నారని జడ్జి పేర్కొన్నారు.

## ప్రశాంతంగా సాగునీటి సంఘం ఎన్నికలు

**హాలహర్వి, డిశంబర్14, ప్రభాతవార్త;** మండలంలోని గూళ్యం, జె.హొసళ్లి, చింతకుంట, అర్ధగేరి తదితర గ్రామాల్లో శనివారం సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. జె.హొసళ్లి డిస్టిబ్యూటర్ సాగునీటి సంఘం అధ్యక్షుడిగా మల్లన్న, అర్ధగేరి హెచ్ఎల్‌సీ డిస్టిబ్యూటర్ సాగునీటి సంఘం అధ్యక్షుడిగా హరినాథ్‌రెడ్డి, కామినహాల్ చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసులు, బిలేహాల్ చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా చంద్రశేఖర్‌గౌడ్, చింతకుంట చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా కిష్టప్పలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన అభ్యర్థులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. సాగునీటి సంఘం ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలూరు సీఐ వెంకటేశ్వర్లు, హాలహర్వి ఎస్ఐ చంద్ర బందోబస్తు నిర్వహించారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం - రాహుల్‌రెడ్డి

**ఆలూరు రూరల్, డిసెంబర్14, ప్రభాతవార్త:** ఆలూరులో నెహ్రూ యువకేంద్ర క్రీడ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఎస్టీ హాస్టల్ నందు శనివారం క్రీడ కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రీడలకు ముఖ్య అతిథిగా జిల్లా అనువాసార యూత్ కో ఆర్డినేటర్ రాహుల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, క్రీడల వల్ల శారీరక ధృఢత్వం కూడా వస్తుందని ఆయన తెలిపారు. అలాగే విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తూ మంచి ఉల్లాసంగా ఉండాలంటూ ఆయన తెలిపారు. అలాగే మాజీ ఎంపిటిసి నరసప్ప మాట్లాడుతూ అనువాసార యూత్ అసోసియేషన్ వారి యూత్ ద్వారా ఇలాంటి క్రీడలు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఇలాగే యువకులను, యువతను ముందుకు తీసుకువెళ్లాలని ఆయన కోరారు. అలాగే క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు నరసప్ప బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనువాసార యూత్ వాలంటరీ పవన్, మంగలి రామాంజనేయులు, ముద్దరంగయ్య, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎంపికైన నారపల్లె చెరువు చైర్మన్..

: మద్దిగుండం, ఎర్ర చెరువు ల సాగునీటి ఎన్నికల బహిష్కరణ...



**మిడుతూరు డిసెంబర్ 14 ప్రభాతవార్త:** మండలంలోని చింతలపల్లి గ్రామపంచాయతీ కి చెందిన నారా పల్లె చెరువు సాగునీటి సంఘం చైర్మన్ గా కైప సీతారామరెడ్డి, వైస్ చైర్మన్ గా తలారి వెంకటేశ్వర్లను రమణారెడ్డి, గోపు వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డిల, మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిడుతూరు మండలంలో చింతలపల్లి గ్రామానికి చెందిన నారా పల్లె చెరువు, తలముడిపి గ్రామానికి చెందిన ఎర్ర చెరువు, జలకనూరు గ్రామ పరిధిలోని మద్దిగుండం చెరువు ల సాగునీటి సంఘం ఎన్నికలు శనివారం జరిగాయి. అయితే చింతలపల్లి పరిధిలో జరిగిన సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం కాగా, మద్దిగుండం, ఎర్ర చెరువుకు సంబంధించిన ఎన్నికలు జరగలేదు. దీని కారణం మద్దిగుండం చెరువు కు సమీపంలోని సుంకేసుల గ్రామానికి చెందిన రైతులు మోటార్లను ఉపయోగిస్తూ పైపుల ద్వారా తమ పొలాలకు నీరు సరఫరా చేసుకుంటున్నారు. మా చెరువుకు సంబంధించిన నీరు మీరు ఉపయోగించుకోకూడదని సంబంధిత అధికారులకు చెప్పిన పూర్తిస్థాయిలో సమస్య పరిష్కరించలేదని అందుకుగాను నిరసనగా ఈ సాగునీటి ఎన్నికలను బహిష్కరిస్తున్నామని రైతులు వెల్లడించారు. సుంకేసుల గ్రామానికి చెందిన రైతులు తమ చెరువుకు వేసిన మోటార్లను తొలగించే వరకు ఎన్నికలను బహిష్కరిస్తామని జలకనూరు రైతులు వాదిస్తున్నారు. దీంతో మద్దిగుండం చెరువు ఎన్నికలు జరగలేదు. అదేవిధంగా తలముడిపి గ్రామానికి చెందిన ఎర్ర చెరువు ఎన్నికలు కూడా జరగలేదు. గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కి చెందిన రెండు వర్గాలు సాగునీటి ఎన్నికలను ఒకరు నిర్వహించాలని, మరొకరు నిర్వహించకూడదని వాదించుకున్నారు. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్కు అనుసంధానంగా ఉన్న ఎర్ర చెరువులో దాదాపు నాలుగు సంవత్సరాల నుండి సాగునీరు నిల్వ కావడం లేదని, రిజర్వాయర్ లో నుండి చెరువులోకి నీరు వచ్చే బ్రిడ్జి మరమ్మత్తులు జరగడంలేదని దీంతో ఆ నిర్మాణం పూర్తయింతవరకు ఎన్నికలు నిర్వహించి ప్రయోజనం ఉండదంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన వంగాల శివరాం రెడ్డి తన మద్దతు దారులతో వాదిస్తున్నారు. మరోవైపు చెరువులో సాగునీరు నిల్వ ఉన్న లేకపోయినా సాగునీటి ఎన్నికలు నిర్వహించాలని ఎందుకంటే భవిష్యత్తులో సమస్యలు పరిష్కారానికి చైర్మన్ ముందుండి నడిపిస్తాడన్నారు. ఇలాంటి అవకాశం వదులుకోవడం మనమే నష్టపోతామని ఇప్పుడు ఎన్నికలు నిర్వహించకపోతే భవిష్యత్తులో సాగునీటి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు అని తెలుగుదేశం పార్టీకి చెందిన వంగాల సీతారామరెడ్డి అన్నారు. తాసిల్దారు శ్రీనివాసలును ఎన్నికలు నిర్వహించాలని కోరిన ఆయన రాజకీయ లబ్ధి కోసం తన విధులను సక్రమంగా నిర్వహించలేదని ఆయన సహకరించి ఉంటే ఎన్నికలు జరిగేవని, సాగునీటి ఎన్నికల లో ఓట్లు లేని కొందరు ఈ ఎన్నికలను అడ్డుకున్నారని, జిల్లా స్థాయి అధికారులు స్పందించి త్వరలో సాగునీటి ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు. ఇది ఇలా ఉండగా తలముడిపి గ్రామంలో సాగునీటి సంఘం ఎన్నికల నిర్వహణలో ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం మొదలైందని సమాచారం అందుకున్న డి.ఎస్.పి నాయక్ గ్రామానికి చేరుకున్నారు. ఐకమత్యంతో ఉండాల్సిన మీరు ఇలా ఒకరిపై ఒకరు విమర్శించుకుంటే సమస్యలు ఎవరు పరిష్కరిస్తారని ఇది పద్ధతి కాదని సూచించారు. అక్కడ గుమి కూడిన జనాలను పంపించారు. ఈ సమస్యను సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి త్వరలో సాగునీటి ఎన్నికలు జరిగేలా ప్రయత్నిస్తామని డిఎస్పి అన్నారు.

## ఆటో బోల్తా... పలువురికి గాయాలు

**మిడుతూరు డిసెంబర్ 14 ప్రభాతవార్త:**



మండలంలోని రోల్లపాడు గ్రామ సమీపంలో ఆటో బోల్తా పడి అందులో ప్రయాణిస్తున్న వ్యవసాయ కూలీలకు గాయాలయ్యాయి. ఆటో కు సంబంధించిన బ్రేకులు ఫెయిల్ కావడంతో ఈ ప్రమాదం చోటు చేస్తుందని, గాయాలైన వారిని మిడుతూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు భరత్, శారద, వైద్య సిబ్బంది మూర్తుజావలి, ప్రశాంతి, రత్నమ్మలు చికిత్సలు చేశారు. ప్రస్తుతం వారు కోరుకుంటున్నారు.

# కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం - మంత్రి బీసీ



**బనగానపల్లెరూరల్, డిసెంబర్14, ప్రభాతవార్త:**
కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం నందు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని ఇటు అభివృద్ధికి, అటు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, వైకాపా ప్రభుత్వంలాగా రైతులను నట్టేట ముంచే ప్రభుత్వంకాదన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. గడిచిన ఐదేళ్లల్లో వైకాపా ప్రభుత్వం పెట్టిన ధాన్యం బకాయిలను రూ.1674కోట్లు విడుదల చేసి అన్నదాతలను కళ్లల్లో ఆనందాన్ని నింపిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే వరదల్లో పంట నష్టం రూ.2వేల నుంచి రూ.10వేలకు పెంచి 4లక్షల మందికి రూ.401 కోట్లను ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 85.46లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుంటే అందులో ఇప్పటికే రూ.31.93కోట్ల విలువైన 13.85లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2.03లక్షల రైతుల నుండి సేకరించడం జరిగిందన్నారు. ఇది మొత్తం 48గంటల్లోనే వంద శాతం చెల్లింపులు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. పంటల ఉత్పత్తి పై దృష్టి పెట్టడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుంద న్నారు. 1.85లక్షల మంది రైతులకు రూ.285.56కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేయడం జరిగిందన్నారు. 5072క్వింటాళ్ల విత్తనాలు 1.97లక్షల మంది రైతులకు 80శాతం సబ్సిడీతో అందించడం జరిగిందన్నారు. 9.10లక్షల టీసీఆర్‌సీ కార్డులు మంజూరు చేయడం ద్వారా కౌలు రైతులకు అర్హత సాధించడం జరిగిందన్నారు. ఆరు నెలల సమయంలోనే ఇన్ని చేసినప్పటికి వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేయడం తగదన్నారు. కూటమి ప్రభుత్వంలో వైకాపా నాయకులు స్వేచ్ఛగా ధర్నాలు చేయడానికి తమ ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని అయితే గత వైకాపా హయాంలో టీడీపీ నాయకులు రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తే అక్రమ కేసులతో తేదేపా నాయకులను నిర్భందించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.

# జర్నలిస్ట్ లపై.. దాడులు జరగకుండా చూడాలి

**: రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలి**
**: కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా.. గాంధీ విగ్రహానికి వినతి**

**కర్నూలు డిసెంబర్ 14 ప్రభాతవార్త :**
సాగునీటి సంఘాల కవరేజ్ కు నిమిత్తం వైఎస్సార్ జిల్లా పులివెందుల నియోజకవర్గంలో వేముల మండల తహశీల్దార్ కార్యాలయం కు వెళ్లిన సాక్షి ప్రతినిధులపై దాడి చేయడం దుర్మార్గపు చర్య ని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు గోరంట్లప్ప, కె.బి శ్రీనివాసులు, జిల్లా కన్వీనర్ నాగేంద్రలు అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయం ముందు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడి చేసిన వారి పై హత్య యత్నం కేసు నమోదు చేయాలని వెంటనే వారిని అరెస్టు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజకీయంగా పార్టీలకు ఎలాంటి గోడవలున్న జర్నలిస్టులపై దాడులు చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. వృత్తి రీత్యా విధి నిర్వహణ లో ఉండే జర్నలిస్టులను కొట్టడం దుర్భాశలాడటం నాన్ బెయిలు బుల్ కేసులు నమోదు చేయాలని సుప్రీంకోర్టు సైతం తీర్పులు తెలుపుతున్న నేటికి కూడా జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదన్నారు. అందుకు గాను జర్నలిస్టులకు రక్షణ చట్టాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని దాడి చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు చెన్నయ్య, సునీల్ కుమార్, నర్సిరెడ్డి, సుందర్, జర్నలిస్టులు శివశంకర్, రాజశేఖర్ నాయుడు, ప్రతాప్, జమ్మన్న, కుమార్ ,శ్రీనివాసులు, రామకృష్ణ, ఫోటో వీడియో జర్నలిస్ట్‌లు మధు, చంద్ర శేఖర్, అనిల్, నరసింహ, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.




## జగన్‌ను కలిసి సీనియర్ న్యాయవాది కృష్ణారెడ్డి



**నంద్యాల, డిసెంబర్ 14, ప్రభాతవార్త:**
రాష్ట్ర వైఎస్సార్‌సీపీ అధినేత మాజీముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని పుసులూరు గ్రామానికి చెందిన నంద్యాల మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సీనియర్ న్యాయవాది ఎంఆర్ కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలోని సోషల్‌మీడియా యాక్టివిటిలను అక్రమంగా కేసులు పెట్టి కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని నంద్యాల్లో కూడ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేసి కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీసేందుకు ఎన్నో అరాచకాలకు కూటమి ప్రభుత్వం చేసో ్తందని జగన్ దృష్టికి తీసుకెళ్లారు ఈ అరునెలల్లో కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాల్సింది పోయి దగా చేస్తుందన్నారు. అలాగే నంద్యాల జిల్లాలో ఎక్కడైనా వైఎసా ్సర్‌సీపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టినా వారిని ఇబ్బందులకు గురిచేసినా అక్రమ కేసులు బనాయించినా వారి తరుపున కేసులు ఉచితంగా వైఎస్సార్‌సీపీ లీగల్ తరుపు వారిని న్యాయబద్ధంగా బయటకు తేస్తామని వైయస్ జగన్‌కు కృష్ణారెడ్డి తెలిపారు. నంద్యాలలో వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ కృషిని అభినందిస్తున్నట్లు జగన్ తెలిపారు.

# శరణార్థులకు అండ.. మార్లబండ

**- వైభవంగా జరుగనున్న మార్లబండ ఆంజినేయస్వామి రథోత్సవం..**





**సజ్జలగుడ్డం(కోసిగి), డిసెంబరు 14, ప్రభాతవార్త**
రోగాలతో శరణం వేడిన వారికి అండగా నిలచిన మార్లబండ ఆంజినేయస్వామి రథోత్సవం ఆదివారం సాయంత్రం భక్తుల మధ్య అత్యంత వైభవంగా జరుగనుంది.. రోగాల బారినపడిన వారు ఈ మార్లబండ ఆంజినేయస్వామిని దర్శించుకుని భక్తితో పూజలు చేస్తే వారి రోగాలు మాయమవుతాయని సజ్జలగుడ్డం గ్రామ ప్రజల విశ్వాసం..కోసిగి మండలంలోని సజ్జలగుడ్డం గ్రామ పంచాయితీ పరిధిలోని ఓ పొలంలో వెలసిన మార్లబండ ఆంజినేయ స్వామికి ప్రత్యేకత ఉందని గ్రామ పెద్దలు తెలియజేస్తున్నారు. సజ్జలగుడ్డం గ్రామం పూర్వం ఈ ప్రాంతంలోనే ఉండేదని, ఆనాడు ఈ స్వామి వారికి గుడి లేకపోవడంతో కేవలం నాలుగు గోడలు మాత్రమే ఉండేవని, దీంతో స్వామి వారికి పూజలు చేసేవారు లేకపోవడంతో ఆంజినేయస్వామి ఆగ్రహించడం జరిగిందన్నారు..దీంతో ఆ ఊరిలోని వారు రోజూ ఏదో ఒక రోగంతో చనిపోతుండేవారని తెలిపారు. ఈ విషయం తో భయాందోళనకు గురైన ప్రజలు తమ నివాసాలను అక్కడి నుండి వేరో చోటకు మార్చారు. అక్కడ కేవలం దేవాలయం మాత్రమే ఒంటరిగా ఉండేది.. అయినా ప్రజలకు ఇంకా రోగాలు తగ్గలేదు..అయితే ఈ వింత రోగాలకు కారణం పసికట్టిన కోసిగి దొరలు ఈ స్వామి వారికి ఉన్న నాలుగు గోడలతో పాటు దేవాలయాన్ని పునరుద్ధరించారు. అంతేకాక ఇక్కడనే స్వామి వారికి నిత్య పూజలు చేసి ప్రతి సంవత్సరం రథోత్సవం జరిగేలా చర్యలు తీసుకున్నారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం మార్గశిర శుద్ధి పూర్ణమి రోజు సాయంత్రం స్వామి వెలసిన పొలాల్లోనే రథోత్సవం జరుగుతోంది.. దీనికి సంబందించి గ్రామానికి చెందిన కరణం కురువ బసిరెడ్డి వంశీకులే ఈ ఆలయ ధర్మాన్ని నిర్వహించాలని, గుడికి మాన్యంతో పాటు ధర్మకర్తను కూడా దొరలు అప్పగించారు. కరణం బసిరెడ్డి తదినాంతరం ఆయన కుమారులు విశ్వనాథరెడ్డి, మల్లికార్జున రెడ్డి, హనుమంతరెడ్డిలు ఈ ఆలయ ధర్మాన్ని నిర్వర్తిస్తున్నారు. అలాగే కోసిగయ్య దేవాలయం గుడి అర్చకులు శ్రీరాములు ఈ గుడికి పూజారిగా వ్యవహారిస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.. కాగా ఈ రథోత్సవాన్ని ముక్కరయ్య, పరప్ప, నాగేంద్రప్ప అనే దేవాలయ మేటీల ఆధ్వర్యంలో ఈ రథోత్సవాన్ని జరుపుతున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు.. ఇక ఈ రథోత్సవం సందర్భంగా భక్తులు గ్రామం నుండి మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభంతో సంబరంగా వెళ్లి స్వామి వారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కులను చెలి ్లంచుకుంటారు. ఈ సందర్భంగా జరిగే ఈ రథోత్సవానికి నియోజకవర్గ ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులతో పాటు వివిధ రాజకీయ పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారు. ఈ సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ మంజునాథ్ నేతృత్వంలో ఎస్ఐ చంద్రమోహన్ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు..రథోత్సవానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు: విశ్వనాథ్‌రెడ్డి, ఆలయమేటీ మరియు మాజీ సర్పంచ్ సజ్జలగుడ్డం. మార్లబండ ఆంజినేయస్వామి రథోత్సవాన్నికి విచ్చేయనున్న భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసాం. అంతేకాక పోలీసు బందోబస్తును కూడా కోరాం. సాయంత్రం జరిగే ఈ జాతరకు లైటింగ్‌తో పాటు, రోడ్డు, మంచినీటి సదుపాయం కల్పించాం.

## నంద్యాలలో కిసాన్ మేళా..



**నంద్యాల, డిసెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధిః**
ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 18వ తేదిన ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాలో కిసాన్ మేళా నిర్వహిస్తున్నట్లు పరిశోదన సంచాలకులు ఎం జాన్సన్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కిసాన్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అచ్చెన్నాయుడు, సభాధ్యక్షులుగా పయ్యావుల కేశవ్, విశిష్ట అతిథులుగా ఎన్ఎండి ఫరూక్, బిసి జనార్ధన్‌రెడ్డి, టీజీ భరత్, బైరెడ్డి శబరిలు పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతుల కోసం వ్యవసాయ పరిశోధనను వ్యవసాయ అనుబంధ శాఖలు కలిసి నిర్వహిస్తున్నట్లు అలాగే విత్తన, పురుగు మందులు, ఎరువులు మరియు వ్యవసాయ పనిముట్లు, డ్రోన్లు, ట్రాక్టర్స్ కంపెని వారు కలిసి 70 స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారని సేంద్రియ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయ పరిశోధనను కూడ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతులు 1500 మంది విద్యార్థులు 300 మంది ఎన్‌జిఓలు, ఎఫ్‌పివిలు నాలుగు జిల్లాల నుండి (నంద్యాల, కర్నూలు, అనంతపురం, పుట్టపర్తి) కెవికె శాస్త్రవేత్తలు, డాట్ సెంటర్స్ శాస్త్రవేత్తలు పాల్గొంటున్నట్లు తెలిపారు. రైతులు ఈ కిసాన్ మేళా వ్యవసాయ ప్రదర్శనను సద్వినియోగం చేసుకొని వ్యవసాయ పరిజ్ఞానాన్ని ఆధునిక వ్యవసాయ సాంకేతికలో రైతులు అవగాహన కల్పించుకొని ఈకిసాన్ మేళాను విజయవంతం చేయాలని ఆర్ ఎ ఆర్ ఎస్ నంద్యాల రైతులను, వ్యవసాయ అనుబంధ శాఖలను కోరారు.

## నీటి సంఘాల ఎన్నికలు విజయవంతం



**ఆత్మకూరు, డిసెంబర్14, ప్రభాతవార్త:**
మండలంలో నీటి సంఘాల ఎన్నికలు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, సీనియర్ నాయకులు గోవిందరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్, వెంకటాపురం మహ నంది రాజేంద్రారెడ్డిల ఆధ్వర్యంలో నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వరదరాజస్వామి ప్రాజెక్టు కురుకుంద అధ్యక్షులు పోచ మల్లికార్జునరెడ్డి, ఉపాధ్యాక్షులు పటాన్ యూసుప్, వడ్లరామాపురం అధ్యక్షులు కాశిరెడ్డి వెంకటరమణరెడ్డి, ఉపాధ్యాక్షులు మానెం పెద్ద లింగస్వామి, వడ్లరామాపురం 3 అధ్యక్షులు సొంపల్లి సుబ్బారెడ్డి, ఉపాధ్యాక్షులు కే.శ్రీనివాసులు, కురుకుంద 4 అధ్యక్షులు కంసాలి సరస్వతి, ఉపాధ్యాక్షులు సముద్రాల లక్ష్మినారాయణ, అమలాపురం అధ్యక్షులు షేక్.ఇబ్రహీం, ఉపాధ్యాక్షులు అవుల చిన్న లింగన్న, కరివేన అధ్యక్షులు శ్రీనివాస గండ్ల ప్రదీప్, ఉపాధ్యాక్షులు బత్తుల చిన్న వీరన్న, ఇందిరేశ్వరం అధ్యక్షులు ఎ.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాక్షులు గొల్ల రమేష్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. రైతుల పంట పొలాలకు సాగునీరు అందించే విదంగా తమ వంతు కృషి చేస్తామని నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యాక్షులు తెలియజేశారు. నియోకజవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యాక్షులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సాగునీటి సంఘం ఎన్నికల్లో టిడిపి హవా..!

**- హెచ్ మురవని, కంబలదిన్నెలో టిడిపిలోనే పోటీ**
**- ఐదు సాగునీటి సంఘాలు టిడిపి కైవసం - ఎన్నికలు బహిష్కరించిన వైసిపి**



**పెద్దకడుబూరు, డిసెంబరు 14, ప్రభాతవార్త**
పెద్దకడుబూరు మండలంలో ఐదు సాగునీటి సంఘాలకు జరిగిన ఎన్నికల్లో టిడిపి హవా కొనసాగింది. పెద్దకడుబూరు-2, కంబలదిన్నె, చిన్నతుంబళం, హెచ్ మురవని సాగునీటి సంఘాలను అధ్యక్ష, ఉపాధ్యక్షులు, టిసి మెంబర్లు అన్నింటిని టిడిపి మద్దతుదారులు కైవసం చేసుకుని క్లీన్‌స్వీప్ చేశారు. పెద్దకడుబూరు 76సాగునీటి సంఘానికి నీటి సంఘం అధ్యక్షులుగా నరవ రమాకాంత్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కోటేకల్ ఆదెప్ప, 1ఆర్ నీటి సంఘానికి అధ్యక్షులుగా కల్లుకుంట అలింగప్ప, ఉపాధ్యక్షులుగా బొగ్గుల క్రాంతికుమార్‌లు ఎన్నికయ్యారు. చిన్నతుంబళం నీటి సంఘానికి అధ్యక్షులుగా చాకలి నారాయణ, ఉపాధ్యక్షులుగా బోయ చంద్రలు ఎన్నికయ్యారు. హెచ్ మురవని నీటి సంఘానికి అధ్యక్షులుగా సత్యగౌడ్ ఎన్నిక కాగా ఉపాధ్యక్షులు కంపాడు బోయ కల్లు వెంకన్న ఎన్నికయ్యారు. వీరితో పాటు టిసి మెంబర్లుగా కంపాడు మల్దకల్, జాలవాడి ముక్కన్న, మునిస్వామిలు, దొడ్డిమేకల గ్రామానికి చెందిన ధర్మరాజు, ఉరుకుందులు టిసి మెంబర్లుగా ఎన్నికయ్యారు. వీరితో పాటు మిగతా సాగునీటి సంఘాల్లో కూడా టిడిపి మద్దతుదారులు టిసి మెంబర్లుగా ఎన్నికయ్యారు. ఐదు సాగునీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులను టిడిపి ఏకగ్రీవంగా గెలుచుకుంది. ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులు, టిసి మెంబర్లకు టిడిపి నాయకులు రమాకాంత్‌రెడ్డి, మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, మీసేవ ఆంజనేయులు, ఎంజి నరసన్న, కంపాడు మునెప్ప, వీరేష్‌గౌడ్, హనుమంతు, చంద్ర తదితర టిడిపి నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల టిడిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కంఠ మధ్య జరిగిన కెసి కెనాల్ నీటిసంఘం ఎన్నిక

**: ఎట్టకేలకు ఛైర్మెన్‌గా కట్టాపరమేశ్వర రెడ్డి ఎన్నిక ఏకగ్రీవం**



**జూపాడుబంగ్లా, డిశంబర్ 14, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన కెసి కెనాల్ సాగు నీటి సంఘం-5 ఛైర్మెన్ ఎన్నిక ఉత్కంఠ మధ్య ప్రశాంతంగా ముగిసింది. కెసి కెనాల్ సాగునీటి సంఘం ఛైర్మెన్ ఎన్నిక అధికారపార్టీకి చెందిన 80 బన్నూరు గ్రామానికి చెందిన కట్టా పరమేశ్వర్‌రెడ్డి, ఘణపరం గ్రామానికి చెందిన చంద్రేష్‌ల మధ్య పోటీ నెలకొంది. నంద్యాల టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎంఎల్‌ఎ జయ సూర్యలు ముందుగా చంద్రేష్‌కు చెర్మెన్ ఎన్నికకు హామీ ఇచ్చారు. అయితే తెలుగుదేశం పార్టీకి చెందిన కట్టా పరమేశ్వరరెడ్డి ఛైర్మెన్ ఎన్నికకు రెబల్ అభ్యర్థిగా పోటి చేశారు. దీంతో మాండ్ర జోక్యం చేసుకుని కట్టా పరమేశ్వరెడ్డిని ఛైర్మెన్‌గా, వైస్ ఛైర్మెన్‌గా చంద్రేష్‌ను ఎన్నుకోవాలని టిసి మెంబర్లను ఆదేశించారు. దీంతో ఎట్టకేలకు కెసి కెనాల్ సాగునీటి సంఘం ఛైర్మెన్‌గా కట్టా పరమేశ్వరరెడ్డి, వైస్ ఛైర్మెన్‌గా చంద్రేష్‌ను ఎన్నుకోవడంతో కదజ సుఖాంతమైంది. అదే విధంగా మండ్లెం చెరువు సాగునీటి సంఘం చెర్మెన్‌గా సురేష్, వైస్ ఛైర్మెన్‌గా శ్రీనివాస రెడ్డిలు ఎన్నికైయ్యారు. పారుమంచాల చెరువు సాగునీటి సంఘం ఛైర్మెన్‌గా ఉమామహేశ్వరుడు, వైస్ ఛైర్మెన్‌గా చాకలి చిన్న రంగస్వామి, వీరాపురం చెరువు సాగునీటి సంఘం ఛైర్మెన్‌గా ఈదుల మల్లికార్జున రెడ్డి, వైస్ ఛైర్మెన్‌గా నాగేంద్రగౌడ్, తంగడంచ చెరువు సాగుసంఘం ఛైర్మెన్‌గా తెలుగు వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మెన్‌గా పిచ్చిగుంట్ల ఆంజనేయులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఆయా సాగునీటి సంఘాలకు ఎన్నికైన టిసి మెంబర్లకు, ఛైర్మెన్లకు, వైస్ ఛైర్మెన్లకు ఎన్నికల అధికారులు డిక్లరేషన్ ఫారాలను అందజేశారు. సాగునీటి సంఘాల ఎన్నికల అధికారులుగా తహాశీల్ధార్ చంద్రశేఖర నాయక్, ఎంపిడిఓ గోపికృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరు నాగేంద్ర, ఎంఈఓ చిన్న మద్దిలేటి , ఏఓ కృష్ణారెడ్డిలు వ్యవహరించారు.

## నా బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమానికి అపూర్వ స్పందన

**- రానున్న సంక్రాంతిలో ప్లాస్టిక్‌ను పూర్తిగా రూపుమాపాలి**
**- బనగానపల్లెను క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం**



**బనగానపల్లెరూరల్, డిసెంబర్14, ప్రభాతవార్త:**
రానున్న సంక్రాంతిలోగా బనగానపల్లె పట్టణంలో ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో రూపుమాపాలనే దిశగా అడుగులు వేయడం జరుగుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి సతీమణి, రా ష్ట్ర థాయ్‌బాక్సింగ్ ఛైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు. అలాగే ప్లాస్టిక్‌ను రూపుమాపి బనగానపల్లెను హరిత పట్టణంగా, క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చడమే తమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఇందులో భాగంగానే బీసీ ఇందిరారెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య సహకారంతో బీసీ ఇందిరారెడ్డి నా బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ మేరకు పట్టణ ప్రజల నుండి విశేష స్పందన లభించిందని ఆమె తెలిపారు. పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానివేయడంతోపాటు విధుల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. తాజాగా పట్టణంలోని మార్కెట్ ఆవరణంలో బహిరంగ ప్రదేశాల్లో ఉన్న చెత్తను బీసీ ఇందిరారెడ్డి స్వయంగా క్లీన్ చేయించారు. అంతేకాకుండా అక్కడ ఓ ట్రాక్టర్‌ను ఏర్పాటు చేయించారు. ఇక నుంచి ఖాళీ స్థలంలో చెత్త వేయకుండా ప్రతిఒక్కరు ట్రాక్టర్ ట్రాలీలో చెత్తను వేయాలని సూచించారు. డ్రైనేజీ కాలువల్లో కూడా ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు, ప్లాస్టిక్ గ్లాసులు వేయవద్దని ఆమె కోరారు. బనగానపల్లెను చెత్తరహితంగా తీర్చిదిద్దేందుకు సహకరించిన స్థానిక యువతకు బీసీ ఇందిరారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సలాం, ఎర్రబోలు శరత్ కుమార్‌రెడ్డి, స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుకు బాట వేస్తున్న ఎస్వీఆర్ కోచింగ్ సెంటర్

**- ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి**

**కర్నూలు అర్బన్, డిసెంబర్ 14, ప్రభాతవార్తః**



నగరంలోని గాంధీనగర్‌లో వున్న ఎస్వీఆర్ కోచింగ్ సెంటర్ ఎంతో మంది పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, ఉమ్మడి జిల్లా టిడిపి సీనియర్ నాయకులు, నందికోట్కూరు టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డిలు పాల్గొన్ని పుస్తకావిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాల సంవత ్సరాలు ఎంతో మంది పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. అనంతరం ఎస్వీఆర్ కోచింగ్ వారు ఇటీవల పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, పాల్గొన్నారు.

## కోటకందుకూరు నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

**ఆళ్లగడ్డ, డిసెంబర్ 14, ప్రభాతవార్తః**
ఆళ్లగడ్డ మండలం కోటకందుకూరు గ్రామంలో శనివారం నిర్వహించిన నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. వక్కిలేరు ఆయకట్టు ప్రసిడెంట్‌గా ఆర్ల నాగమ్మ్మ, వైస్ ప్రసిడెంట్‌గా రవీ ంద్రారెడ్డిలను టిసి సభ్యులు ఏకగ్రీవంగా ఎను ్నకున్నారు. అలాగే కెసి కెనాల్ డబ్ల్యు యు ఎ 51 ఛైర్మన్‌గా రాంమోహన్‌రెడ్డి, వైస్ ఛైర్మన్‌గా ఎ వుశేన్‌వలి, తెలుగు గంగ డబ్ల్యు యు ఎ 41 ప్రసిడెంట్‌గా సుద్దపల్లె సమీరా, వైస్ ప్రసిడెంట్ గాజా గూడూరు బిబిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులు వీరికి ఎన్నిక పత్రాలు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మమ్ములను ఏకగ్రీవంగా ఎన్నుకున్న టిసి సభ్యులందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, భార్గవ్‌రాం, భూమా విఖ్యాత్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు.



# సాగునీటి సంఘం కమిటీలన్నీ ఏకగ్రీవం..





**- ప్రతిష్టాత్మకంగా సాగునీటిసంఘం ఎని ్నకలు**
**- కోసిగి పరిధిలో ఐదు సంఘాలకు ఐదుగురు కూటమి మద్దతుదారులై అధ్యక్షులు..**

**కోసిగి, డిసెంబరు 14, ప్రభాతవార్త**
సాగునీటి పారుదలపై రైతులే అజమాయిషీ కొనసాగేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాగునీటి సంఘం ఎన్నికల్లో అన్ని కమిటీలు ఏకగ్రీవం అయ్యాయి..శనివారం కోసిగి మండల పరిధిలో జరిగిన సాగునీటి సంఘాలకు సంబందించి 5 ఛైర్మన్‌కు గానూ 5 మంది ఛైర్మన్‌లు కూడా కూటమి మద్దతుదారులే కైవసం చేసుకున్నారు.. ఇందులో భాగంగా సాగునీటి సంఘం 15కు చెందిన కామనదొడ్డి సంఘానికి కందుకూరులో ఎన్నికలను ఏర్పాటు చేయగా అందులో 12 టీసీలు సభ్యులందరూ కూటమి మద్దతుదారులే గెలుపొందారు..ఇందులో శివారెడ్డి అనే వ్యక్తి సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.. ఇక సాగునీటి సంఘం 16 సాతనూరు పరిధిలో జరిగిన ఈ ఎన్నికల్లో విరుపాక్షి అనే కూటమి మద్దతుదారుడు అధ్యక్షుడిగా గెలుపొందారు..ఇక 17 సాగునీటి సంఘంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ ఎన్నికల్లో టీసీసభ్యులు 12 మందికి గానూ 11 మంది ఓటింగ్‌లో పాలొ ్గనా ్నరు.. అనంతరం చివరి సమయంలో మరో టీసీ సభ్యులు రావడంతో అక్కడ12 మందది టీసీ సభ్యులలో అనంతసేనారెడ్డి కూటమి మద్దతుదారుడికే పట్టం కట్టా ్బరు..మాధవరం మేజర్ కింద సాగునీటి సంఘం 18కిగానూ ఏడుగురు టీసీ సభ్యులు ఉండడంతో వారిలో చిన్న సిద్దప్ప అనే వ్యక్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. చివరిగా 19వ సాగునీటి సంఘం రచ్చుమర్రికి సంబందించి ముగ్గరులో ఉన్న టీసీలందరు మరో తొమ్మిది మందితో కలిపి మొత్తం 12 టీసీలకు గానూ అందులో వెంకటరాముడు ఏకగ్రీవం అయినట్లు సాగునీటి సంఘం ఎని ్నకల అధికారులు ధ్రువీకరించారు..కాగా ఈ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ మంజునాథ్ నేతృత్వంలో ఎస్ఐ చంద్రమోహన్ పోలీసు బందోబస్తు నిర్వహించారు..